

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

ఆదివారం, జనవరి 11, 2026 | పేజీలు: 6


## వరిదేల చెరువు కట్ట పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి



కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి
మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలో ఉన్న వరిదేల చెరువు కట్ట సుందరీకరణ కోసం మాజీ కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ వార్డు అభివృద్ధి కొరకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి ని కోరగా అభివృద్ధికి మంత్రి సహకరించి149.70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు అనంతరం శనివారం రోజు చెరువు కట్ట పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి.13వ వార్డు మాజీ కౌన్సిలర్ మేకల శిరీష కిరణ్ యాదవ్ మంత్రికి 13వ వార్డు కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపి ఆయనకు శాలువాతో సత్కరించారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ. మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న చెరువులను కుంటలను ప్రజల సహకారంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామని మాట్లాడారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఓటు వెయ్యలేదని అక్కసుతో ధాన్యం

# కొనుగోలు నిలిపివేత

- -20 రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద నిరీక్షణ
- -పక్క గ్రామ కేంద్రానికి ధాన్యాన్ని తరలింపు
- -అధికార పార్టీ నాయకుల బెదిరింపుతో మధ్యలోనే తూకం నిలిపివేత
- -దిక్కుతోచని స్థితిలో రైతులు కేంద్రం వద్ద నిరీక్షణ

2 లో





### మున్సిపల్ ఎన్నికలకు

# సన్నాహాలు

- గుర్తులు ఖరారు చేసిన ఎన్నికల సంఘం
రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్రులకు 75 గుర్తులు
- గుర్తింపు పొందిన పార్టీలకు పార్టీ గుర్తులు



(మహబూబ్‌నగర్, ప్రజాజ్యోతి)

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. తుది ఓటర్ల జాబితాలో మునిగి తేలుతున్న అధికారులు పోలింగ్ స్టేషన్లు మ్యాపింగ్ చేస్తున్నారు. వార్డులు, డివిజన్ల వారీగా 2025 అక్టోబర్ 1వ తేదీ నాటి అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలను అనుసరించి రూపొందించిన ముసా యిదా ఓటర్ల జాబితాలను ఈ నెల ఒకటవ తేదీన విడుదల చేసిన విషయం తెలిసిందే. 5వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన ఓటర్ల తుది జాబితాలను విడుదల

-మిగతా 2లో..



# ఓటు వెయ్యలేదని అక్కసుతో ధాన్యం కొనుగోలు నిలిపివేత



**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**

ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయలేదని నెపంతో కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతును ఇబ్బందులకు గురిచేసిన సంఘటన పానుగల్ మండల పరిధిలోని షాగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన రైతు తెలుగు మద్దిలేటి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడనిపండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వెళ్లినప్పటికీ కొనుగోలు చెయ్యకుండ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేశారని 20 రోజులుగా కొనుగోలు కేంద్ర వద్దనే ధాన్యాన్ని ఉంచడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం పక్క గ్రామమైన షాగాపూర్ తాండకు ధాన్యాన్ని సొంత ఖర్చులతో తరలించడం జరిగిందని అక్కడ కూడా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికార పార్టీ నాయకులు కొనుగోలు చేసే నిర్వాహకులను బెదిరించి తూకం చేస్తుండగా మధ్యలోనే తూకాని నిలిపివేశారని అన్నారు విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, సుధాకర్ యాదవ్,బాలస్వామి, నాగేంద్రం కేంద్రం వద్దకు వచ్చి రైతులకు మద్దతు నిలిచి ధాన్యాన్ని తూకం చేసే వరకు అక్కడే ఉండి తూకాని మొదలు పెట్టించారుఅనంతరం డిపిఎం,ఏపీఎం లు కేంద్రం దగ్గరకు వచ్చి మైచర్ పేరిట తూకాన్ని మధ్యలోనే నిలిపివేశారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెండు వడ్ల సంచులు తీసుకొని వెళ్ళి కలెక్టర్ కుఅదనపు కలెక్టర్ కు ఐకెపి నిర్వాహకులపై పిర్యాదు చేశారుకక్ష్య సాధింపులో భాగంగానే ధాన్యం కొనుగోలు చెయ్యలేదని ఐకెపి బుక్ కీపర్ రాజకీయాలు చేస్తున్నాడని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని అదనపు కలెక్టర్ కాళ్లు మొక్కుతూ రైతు మద్దిలేటి తల్లి బుచ్చమ్మ వేడుకున్నదివెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## దళిత సర్పంచ్ వార్డుసభ్యులకు సన్మానం చేసిన గ్లోబల్ కన్వీనర్ పాల్

నవాబుపేట్ :దళిత బహుజన శ్రామిక యూనిన్ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కులం- జాతి వివక్ష నిర్మూలన గ్లోబల్ కన్వీనర్ నామాల పాల్ దివాకర్ నవాబుబ్ పెట్ మండలం, దాయపంతులపల్లి గ్రామ సర్పంచ్ కోస్గి కమలమ్మ కుమార్ ను,యన్మనగండ్ల గ్రామ వార్డుసభ్యులు కొనింటి బాలయ్య ను,లోకిరేవ్ గ్రామ వార్డు సభ్యులు శేఖర్, భాలమణి,కేశవరావు పల్లి సర్పంచ్ వెంకటయ్య,డిప్యూటీ సర్పంచ్ రాజు తదితరులను సన్మానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అదేవిదంగా పంచాయతీ నిధులలో దళిత గిరిజనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని దళిత కాలనిలలో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చెయ్యాలని అన్నారు.డాక్టర్ బి .ఆర్.అంబెడ్కర్ గారు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ కల్పించి , ప్రసాదించిన పెద్ద బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనిన్ రాష్ట్ర అధ్యక్షులు చింతకింది ఆనందం,సీనియర్ అడ్వాకేట్ తిర్మలయ్య గారు,నాయకులు లింగంపల్లి నర్సింహులు,శాంతయ్య, లోకిరేవ్ శ్రీను,కాకర్జాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రజల జీవనోపాధి ఉపాధి హామీ పథకాన్ని కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం




**మహబూబ్ నగర్ జనవరి 10**

దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని మహబూబ్నగర్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథక చట్టాన్ని తీసుకొస్తే ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చి ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తుందని ఆరోపించారు కోవిటి సమయంలో ఈ ఉపాధి హామీ పథకం కోట్లాదిమంది భారతీయులకు అండగా నిలిచిందన్నారు ఈ పథకం వల్ల గతంలో ప్రజలకు ఏడాదికి 100 రోజుల పని హక్కును కలిగించారు. ఇప్పుడు వి బి జి రామ్ జి చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందన్నారు ఇప్పుడు ఈ చట్టం కింద కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలలో మాత్రమే పని చేయాల్సి ఉంటుందన్నారు ఇప్పుడు పనులు గ్రామ సభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని వారు అన్నారు ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరుని తొలగించడం సరికాదని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 30 వరకు జిల్లాలోని 423 గ్రామాలలో పర్యటించి ఈ చట్టాన్ని యధావిధిగా అమలు చేసేలా గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక చట్టంలో జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు తెలియజేయడానికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలో పర్యటనలు చేస్తారని అందులో భాగంగా ఫిబ్రవరి 8న లక్ష మందితో మహబూబ్నగర్ నుంచే సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమావేశంలో టి జి ఎఫ్ సి చైర్మన్ కొత్వాల్. మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత. సి జె బెనార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

చేయాల్సి ఉండగా, సవరణకు మరో రెండు రోజులు గడువు విధించారు. ఆ మేరకు జాబితాలను సవరించి ఈ నెల 12వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా, 16న ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను వెలువరిం చనున్నారు. ఈ తంతు పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్ సంక్రాంతి పండుగ తర్వాత విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి. షెడ్యూల్ విడుదలకు ముందే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

గతంలో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఎక్కడైతే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారో, అక్కడే ఈ ఎన్నికల్లో కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆ స్టేషన్ల స్థితిగతులు, వసతుల గురించి ఆరా తీస్తున్నారు. ప్రత్యామ్నాయంగా కూడా మరికొన్ని చోట్ల పరిశీలిస్తున్నారు. నామినేషన్ల కేంద్రాల పరిశీలన కూడా చేస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో అనుబంధంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో జాతరలు జరగనున్నాయి. ఈ జాతరలకు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున జాతర అయిన తర్వాతనే ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి.

**గుర్తులు ఖరారు చేసిన ఎన్నికల సంఘం..**

మున్సిపల్ ఎన్నికలు పార్టీల గుర్తులపైనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల గుర్తులతోపాటు రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కోసం 75 గుర్తులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. జాతీయ గుర్తింపు పొందిన పార్టీల్లో అమ్ ఆద్మీ పార్టీ గుర్తు చీపురు, బహుజన సమాజ్ వాది పార్టీ ఏనుగు, భారతీయ జనతా పార్టీ కమలం, సీపీఐ గుర్తు సుత్తె కొడవలి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల్లో ఏఐఎంఐఎం పార్టీ గాలిపటం, భారత రాష్ట్ర సమితి గుర్తు కారు, తెలుగుదేశం పార్టీ సైకిల్, వైఎస్ఆర్సీపీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ పంఖా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు సింహం, సీపీఎం గుర్తు కంకి కొడవలి, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు, ఇండియన్ యూని యన్ ముస్లిం లీగ్ పార్టీ గుర్తు నిచ్చెన. ఇవేగాకుండా 77 రిజిష్టర్డు పార్టీలు ఉన్నాయి. కానీ శాశ్వత పార్టీ గుర్తులను కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించ లేదు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఆయా ఎన్నికల్లో సాధించాల్సిన ఓట్లను పొందలేక పోవడంతో ఆ పార్టీలకు శాశ్వత గుర్తులు కేటాయించలేదు. ఆయా పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల సమయంలో బీ ఫారాలు సమర్పిం చినా కూడా అక్షర మాలను అనుసరించి స్వతంత్రులకు కేటాయించే గుర్తులను కేటాయించారు. వాటిలో ఎయిర్ కండిషనర్, ఆపిల్, గాజులు, పండ్ల బుట్ట, బ్యాట్, బ్యాటరీ టార్చ్, బైనాక్యూలర్స్, సీసా, బ్రెడ్, బకెట్, కెమెరా, క్యారమ్ బోర్డు, చెయిన్, కుర్చీ, చపాతీ రోలర్, కోటు, కొబ్బరి తోట, మంచం, కప్పు సాసర్, కటింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ మిషన్, డంబెల్స్, విద్యుత్ స్తంభం, కవర్, పిల్లనగ్రోవి, ఫుట్ బాల్, ఫుట్ బాల్ ఆటగాడు, గౌను, గరాటా, గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యి, గ్రామ్ఫోన్, ద్రాక్ష పండ్లు, పచ్చి మిరపకాయ, తోపుడు బండి, హెడ్ ఫోన్, హాకీ కర్ర బంతి, పనస పండు, బెండకాయ, పోస్టు డబ్బా, గొళ్లెం, లూడో, అగ్గి పెట్టె, మైక్, మూకుడు, ప్యాంటు, పెన్ డ్రైవ్, అనాస పండు, కుండ, ప్రెషర్ కుక్కర్, రిఫ్రిజిరేటర్, ఉంగరం, సెఫ్టీ పిన్, కుట్టు యంత్రం, కత్తెర, నౌక, సితార్, సాక్స్, సోఫా, స్పానర్, స్టెత స్కోప్, స్టూల్, స్విచ్ బోర్డు, టేబుల్, టెలిఫోన్, టూత్ బ్రష్, ట్రంపిట్, టైర్స్, వయోలిన్, వాల్ నట్, వాటర్ మెలోన్, బావి, ఈల, కిటికి, ఊలు మరియు సూది గుర్తులను కేటాయించారు. ఇందులో అభ్య ర్థులు తమకు ఇష్టమైనవి మూడు గుర్తులు సూచిస్తే, అక్షర మాలను బట్టి గుర్తులను కేటాయిస్తారు. వారి వరకు వచ్చే సరికి సూచించిన గుర్తులు ఎవరికి కేటాయించకుండా ఉంటే వాటిని కేటాయిస్తారని అధికారులు చెబుతున్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్గా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 2,500 రూపాయలు, ఇతరులకు 5 వేల రూపాయల నామినేషన్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీల్లో కౌన్సి లర్గా పోటీ చేసే అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీలు 1250 రూపాయలు, ఇతరులు 2,500 రూపాయలు నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# వీడిన హత్య కేసు మిస్టరీ

## అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని అంతంమొందించారు

**గద్వాల జనవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఈనెల 4న,గట్టు మండలం మొసల్ దొడ్డి అటవీ ప్రాంతంలో జరిగిన హత్య కేసులో నిందితుడ్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.శనివారం గద్వాల సర్కిల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య వివరాలు వెల్లడిండించారు.గట్టు మండలం బల్గెర గ్రామానికి చెందిన తిమ్మప్ప అన్న భార్య సువార్తమ్మతో మిట్టదొడ్డి గ్రామానికి చెందిన అబ్రహాంతో అక్రమ సంబంధ కొనసాగుతుంది.అక్రమ సంబందానికి తిమ్మప్ప అడ్డు వస్తుండటంతో అబ్రహం పథకం ప్రకారం ముసల్ దొడ్డి శివారులో తిమ్మప్ప,అబ్రహాంలు కలిసి మద్యం సేవించారు.ఈ క్రమంలో తిమ్మప్పను అబ్రహం రాయితో కొట్టి చంపి పరారయ్యాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున గట్టు ఎస్ఐ కెటిమల్లేష్ ఆధ్వర్యంలో



పోలీసులు దర్యాప్తు చేయగా,అందులో భాగంగా శనివారం ఉదయం నిందితుడు అబ్రహంను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,గట్టు ఎస్ఐ కెటిమల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేటిదొడ్డి నుంచి తిరుపతికి మహాపాదయాత్ర

## పాదయాత్రను ప్రారంభించిన గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు

**కేటిదొడ్డి జనవరి 10(ప్రజా జ్యోతి):**
కేటిదొడ్డి మండల కేంద్రం నుంచి తిరుమల తిరుపతికి మహా పాదయాత్ర శనివారం వైభవంగా ప్రారంభమైంది.కేటిదొడ్డి గ్రామ సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో భక్త బృందం ఈ పాదయాత్రను తిరుపతి వరకు కొనసాగిస్తున్నారు.శనివారం ఉదయం కేటిదొడ్డి గ్రామంలో గల శివాలయం,శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతికి మహా పాదయాత్రను గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాదయాత్ర బృందాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు,సర్పంచ్ నారాయణ,మండలాధ్యక్షుడు ఉరుకుందు ఘనంగా సత్కరించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో భక్త బృంధం సభ్యులు రాఘవేంద్ర శెట్టి,రంగస్వామి,ఆలూరు రాములు,సురేష్,తోక ఆంజనేయులు,గోవిందు, గద్వాల గోవిందు,కురవ ఎల్లప్ప స్వామి,తదితరులు



కేటిదొడ్డి నుంచి తిరుపతికి పాదయాత్రగా బయలుదేరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్ గౌడ్,డి.వీరేష్,శివ స్వాములు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ఆయా గ్రామ సర్పంచులు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 10:**
అలంపూర్ నియోజకవర్గ లో ఉమ్మడి మహబూబ్నగర్ 2026 వ సంవత్సరం ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన వావిలాల గ్రామ సర్పంచ్ చిన్న మోహన్ గౌడ్,జక్కి రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ వెంకటేష్,వెంకటాపురం గ్రామ సర్పంచ్ చిన్న భీమన్న,అనంతరం ఆయా గ్రామ సర్పంచ్ లు మాట్లాడుతూ,ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ మా గ్రామాల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు పోవాలని మనసారా కోరుకుంటున్నాం. మరియు అంత మాత్రమే కాకుండా ఈ క్యాలెండర్ను మా గ్రామ ప్రజల కోసం ప్రత్యేకంగా రూపొందించారు.ఇది కేవలం తేదీలు చూపించడానికే కాకుండా,గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాలు,ముఖ్యమైన పండుగలు,జాతీయ దినాలను గుర్తు చేసేలా రూపొందించారు.గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని,మీ సహకారంతో మా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు కొంకల మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్,ఇతర గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి





**మల్దకల్ జనవరి10(ప్రజా జ్యోతి డివిజన్):**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని తన జన్మదినం సందర్భంగా బాసు హనుమంతు నాయుడు కుటుంబ సతి సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు.అనంతరం బాసు శ్యామల హనుమంతు నాయుడుని ఆలయ చైర్మన్ ప్రహ్లాద్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు.దేవాలయ ప్రాంగణంలో బాసు హనుమంతు నాయుడు అభిమానుల మధ్య పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి,సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా..సీఎం సహాయ నిధి.

### మొత్తం రూ.3.21 లక్షలు మంజూరు

**చిన్నంబావి,జనవరి 10 (ప్రజాజ్యోతి)**
సీ ఎం సహాయ నిధి ఎంతో మంది నిరు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని కొప్పునూర్ గ్రామ సర్పంచ్ వడ్డెమన్ బిచ్చన్న అన్నారు. చిన్నంబావి,మండలం కొప్పునూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఊరట కలిగించింది. శనివారం గ్రామంలో మొత్తం.రూ.3,21,500 విలువైన ఎల్ఓసి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డెమన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగ బీచుపల్లి యాదవ్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.కొల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు,గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి ప్రత్యేక చొరవతోనే ఈ సహాయనిధులు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు మంజూరైన మొత్తంకంది మహేశ్వరి రూ.14,500 ఎం. రాకేష్ రెడ్డి రూ.45,000 పందేలా కృష్ణారెడ్డి రూ.14,000 ఏ. దామోదర్ రెడ్డి రూ.12,500 బడికిల బాలస్వామి రూ.6,500 ఏ. రామచంద్రారెడ్డి రూ.36,500ఉలూపాల ఫకీర్ రెడ్డి రూ.1,00,000 బొంగు తమ్మయ్య రూ.72,000 కంది.మద్దిలేటి.రూ.11,500 ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ బిచ్చన్న మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బీచుపల్లి యాదవ్, అనారోగ్యంతో ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు ఎల్లప్పుడూ ముందుంటారని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.మంత్రి గారి సహకారానికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,శ్రీనివాసులు, తలారి నిర్మలమ్మ,నరసింహ జంగా.చాముండేశ్వరి,వెంకటయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలు యాదవ్, పెద్ద చిన్నారెడ్డి, శేఖర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, మేడిపల్లి విష్ణు, మేడిపల్లి ఇంద్రసేన రెడ్డి తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు ఉచిత కంటి శిబిరం ఏర్పాటుచేసిన చేయూత స్వచ్ఛంద సంస్థ







**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 10( ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణపేట మండలం చిన్న జెట్రం గ్రామం లో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కంటి శిబిరాన్ని ముందుగా సర్పంచ్ జ్యోతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేయుట స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పి ఈశ్వరమ్మ ప్రధాన కార్యదర్శి టి మాధవ్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఈజీఎస్ సోఫి ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సర సలహాదారులు రమేష్ కుమార్ నడిమింటి నగేష్ తిమ్మప్ప వార్డ్ మెంబర్ చక్రవర్తి అప్రోమెస్టిక్ సరోజినీ హాస్పిటల్ భాను ప్రసాద్ ఐ టెక్నీషియన్ సాయి కుమారి 85 మంది కంటి పరీక్ష చేయించుకోగా 14 మందికి అద్దాలు ఇవ్వడం జరిగింది నలుగురిని ఆపరేషన్ కి రాయించుకోవడం జరిగింది ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షులు. పి ఈశ్వరమ్మ జనరల్ సెక్రటరీ టీ మాధవ్ ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్

# రాష్ట్ర స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలకు విద్యార్థులు ఎంపిక





**కేటిదొడ్డి జనవరి10(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆంగ్ల ఉపాధ్యాయ సంఘం (ఈ ఎల్ టి ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలభవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీల్లో కేటీ దొడ్డి మండలం చింతలకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.సీనియర్ విభాగంలో శృతి,జూనియర్ విభాగంలో యాసిన్ బాషా లు చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ రబియా బస్రీ,జీహెచ్ఎం భాస్కర్ లను పీఆర్టీయు టీఎస్ కేటీ దొడ్డి మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు అభినందించారు.

# 2వ,రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం






**మల్దకల్ జనవరి10(ప్రజా జ్యోతి డివిజన్)**

:ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో భాగంగా నేతువానిపల్లి,నేతువానిపల్లి తండాలలో వాలంటీర్లు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా మొదట ఆయా గ్రామాలలో ర్యాలీ ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పి తెలియజేసే అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.తదుపరి నేతువానిపల్లి, నేతువానిపల్లి తండాలలో ప్రధాన రహదారుల గుండా ఉన్న ముళ్లపదలు,కంప చెట్లను తొలగించి దారిని శుభ్రంగా చేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం కోసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం కోసం వారికి ప్రేరణ తరగతి నిర్వహించడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్?1రామాంజనేయులు గౌడ్,యూనిట్ 2భాగ్యలక్ష్మ, వాలంటీర్లు,గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

# శ్రీవారి సముద్రంలో చేప పిల్లలను వదిలిన సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్



**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**

సింగోటం గ్రామం శ్రీవారి సముద్రం లో చేప పిల్లలను జీవన ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వ మృత్య శాఖ వారు చేప పిల్లలు ముదిరాజ్ జీవన ఉపాధికి సింగోటం గ్రామం శ్రీవారి సముద్రంలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం నిర్వహించారు. సింగోటం గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్ ఫిషరీస్ ఏ.డి నరసింహ రావు, డీఎఫ్సిఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు ,సింగోటం శ్రీవారి సముద్రం కమిటీ ఉపాధ్యక్షులు పెబ్బేటి రాముడు కార్యదర్శి పెబ్బేటి మల్లేష్ కల్వకోల్ గ్రామ ఉపసర్పంచ్ గువ్వల కురుమయ్య గ్రామ వార్డు సభ్యులు మండ్ల కృష్ణయ్య ,శ్రీకాంత్ రాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

## తక్షణమే సీబీఐ / న్యాయ విచారణ జరపాలి బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్

**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది ప్రజా ప్రభుత్వ పాలనలో అవినీతి పాలన కొనసాగుతోందని బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ ఆరోపించారు.
ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ) సంబంధిత టెండర్లలో సుమారు రూ.100 కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా వెల్లడవుతోందన్నారుపేద దళిత గిరిజన వెనుకబడిన వర్గాల బాలికల విద్య భద్రత భవిష్యత్తును పణంగా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కేజీబీవీలను అవినీతి అడ్డాగా మార్చిందని మండిపడ్డారు. టెండర్ల కేటాయింపులో పారదర్శకత లేకుండా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ అధికార పార్టీకి అనుబంధంగా ఉన్న కాంట్రాక్టర్లకే కోట్ల రూపాయల పనులు కట్టబెట్టారని ఆరోపించారుభోజన సరఫరా,హాస్టల్ వసతులు ప్రతి అంశంలోనూ నాణ్యత లేని సరుకులు బాలికల ఆరోగ్యం విద్య తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారుఇది కేవలం ఆర్థిక అవినీతి మాత్రమే కాకుండా బాలికలపై చేసిన నేరమని రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడారు.

# శ్రీవారి చెరువు కట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

## శ్రీవారి సముద్రం చెరువుకు 100 కోట్లు నిధులు కేటాయించాలి భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్

**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**



కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో వెలిసిన లక్ష్మ నరసింహ స్వామి దేవస్థానానికి లక్ష్మ దేవమ్మ దేవాలయానికి శ్రీవారి సముద్రం చెరువును పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అనంతరం శ్రీహరి సముద్రం చెరువు కట్టకు 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కు మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి సముద్ర చెరువు కట్ట విషయమును చర్చించి లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించుకున్న భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్.కార్యక్రమంలోనాగర్ కర్నూల్ జిల్లా నాయకులు కడతాల కృష్ణయ్య చంద్రశేఖర రావు బజరంగ్ దళ్ పురేందర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్పనా రెడ్డి పరమేష్ మెంటే శివకృష్ణ రమేష్ గౌడ్ రమేష్ యాదవ్ మద్దిలేటి వెల్డింగ్ మహేష్ బాలకృష్ణ రాము పాల్గొన్నారు.

# సోషల్ మీడియా నెటిజన్లకు పోలీసు శాఖ హెచ్చరికలు

## ఎస్సై రామన్ గౌడ్.



**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**

ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునేవరకు ఎన్నో మెసేజ్ లను చూస్తుంటాం. పంపిస్తుంటాం లేదా ఫార్వర్డ్ చేస్తుంటాం కొన్నిసార్లు ఆ ఫార్వర్డ్ చేసిన మెసేజ్ ల పర్యవసానం గురించి పెద్దగా ఆలోచించం. పెంట్లవెల్లి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రింట్ మీడియా ప్రజా జ్యోతి రిపోర్టర్ తో ఇంటర్వ్యూలో సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల అసత్య ప్రచారాల వలన అమాయక ప్రజలు ప్రాణాలను బలి తీసుకుంటున్న వాట్సఅప్ మెసేజ్లు ఎన్నారై లాంటి పెద్ద మనుషులకు ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న సోషల్ మీడియా లో పెడుతున్న ప్రతి ఒక్కరికి యువతరానికి నా విజ్ఞప్తి, ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న  ఎస్సై రామన్ గౌడ్.భారత రాజ్యాంగం స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ పాలన ప్రతి శాసన రాజకీయ సామాజిక న్యాయం మూలాలు అన్నగారిలా వర్గాల సమగ్ర ఉద్యమాలు సమాజం జాతి గౌరవం వైఖరి విరోధులు జాతి నేరాలు పెరుగుతున్న సామాజిక విచ్ఛిన్నం జాతులను దేశం భద్రత ప్రయోజనాలు మానవ సమగ్ర రక్షణ పాటించే భారతీయ పౌరులు నేటి సమాజంలో ఆ పౌరులు నేరస్తులు అవుతున్నారు జాగ్రత్త యువతరమా.

నిజం గడపదాటేలోగా అసత్యం ప్రపంచాన్ని చుట్టేసుకుని వస్తుంది అనే సామెతలా నేటి సోషల్ మీడియా వార్తలు ఉంటున్నాయి ప్రత్యేకంగా ఇటీవల సోషల్ మీడియాలో సత్యవార్తలు కంటే అసత్య వార్తలే హల్ చల్ చేస్తున్నాయి వాటివల్ల మనతో పాటు ఇతరులకు ఎంతో నష్టాన్ని కలిగిస్తున్నామని గ్రహించలేనిస్థితిలో ఉన్నాం. అసత్య వార్తల వల్ల మహిళలు పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వారి ఆత్మాభిమానం దెబ్బతినేలా కొన్ని కంటెంట్ ఉంటున్నాయి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ పోలిసులు నెటిజన్లకు కొన్ని హెచ్చరికల్ని జారీ చేస్తున్నారు.వీటిని గుర్తుంచుకోండి.మీరు రాసే వార్త నిజమో కాదో నిర్ధారించుకుని ఆ తర్వాత దాన్ని ఫార్వర్డ్ చేయాలి.వాట్సాప్ గ్రూపులు సామాజిక మాధ్యమాల్లో మీరు బాధ్యతగా వ్యవహరించకపోతే చర్యలు తప్పవు.తప్పుడు వార్తల్ని ప్రచారం చేసి చిక్కుల్లో పడొద్దు.తప్పుడు ప్రచారంలో భాగస్వాములు కావొద్దు అది మీ ప్రతిష్ఠకు భంగంకలిగించవచ్చు.

సెన్సేషనలిజం కోసం పాకులాడుతూ నవ్వుల పాలు కావద్దు నెటిజన్ల ఆగ్రహానికి గురికావద్దు ఫేక్ వార్తల ప్రచారంలో మీరు భాగస్వాములు కాకుండా జాగ్రత్తగా చూసుకోండి.

# ఇక్కడ భారీ ప్రమాదం పొంచి ఉంది.





## ఆర్.అండ్. బీ. అధికారులు తగు చర్యలు తీసుకోండి. లేదంటే ఎందరో ప్రాణాలకు ముప్పు

**మునిపల్లి జనవరి 10 (ప్రజాజ్యోతి):**

గత 30 సంవత్సరాల నుంచి ఇక్కడ భారీ ప్రమాదం పొంచి ఉంది. ఎన్నిసార్లు పత్రికల్లో వచ్చినా,సంబంధిత అధికారులకు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని ప్రజలు ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.ఎప్పటికీ ఎంతోమంది ఎక్కడ ప్రాణాలు కోల్పోయారు.మూగ జీవులు సైతం ప్రాణాలు కోల్పోయి నసందర్భాలు వున్నాయని ఈ ప్రాంత ప్రజలు చెపుతున్నారు. వివరాల్లోకి వెళ్తే,కంకోల్ నుండి కప్పా డు వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్డు మీదుగా అంతారం పీర్ల గట్టు దగ్గర కుడి వైపున పెద్ద లోయ ఉంది. ఇక్కడ ఎదురెదురుగా ఏవైనా వాహనాలు వచ్చినా,లేదా కొత్తవారు ప్రక్కకు వెళ్ళినా అమాంతం లోయలోపడి విలువైన ప్రాణాలను వదులాల్సిందే . ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నే ఈ ప్రమాదకర ప్రదేశంలో ప్రమాదాల నివారణకై కల్వర్టు ను నిర్మించాల్సిన తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యము వీడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులకు కూడా విన్నవించుకున్నారు.

## మహబూబ్ కి హాస్పటల్ ఖర్చులకోసం సహాయం చేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 10:**

జోగులాంబ గద్వాల జిల్లా జంచేడు గ్రామంలో మహబూబ్ వయసు 40 సంవత్సరాలు జమ్మిచెడు గ్రామం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో ప్రవైట్ గా డైలీ లేబర్ పనిచేస్తాడు గత నెలలో ఎలక్ట్రికల్ వర్క్ చేస్తుండగా 11కెవి కరెంటు షాక్ తగిలి కుడి భుజంపై మూడు రంధ్రాలు పడ్డాయి

కుడి చెయ్యి మధ్యన వేలు ఆర చేతిలో కరెంట్ షాకు తగిలి రంధ్రం పడ్డదీ దీనికి గాను మూడు సర్జరీ లు చేయాలని డాక్టర్స్ చెప్పారు ఇప్పటి కి ఒకసారి సర్జరీ చేసారు ఇప్పటికే 150,000/- హాస్పిటల్ ఖర్చులు అయిాందని ఇంకా రెండు సర్జరీలకు అవసరం అయ్యే అమౌంట్ తనతో లేదని హాస్పిటల్ ఖర్చులకు సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను సంప్రదించగా అటు విషయం తెలుసుకున్న సోషల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం జమ్మిచ్చెడు గ్రామంకు వెళ్లి మహబూబ్ ను పరామర్శించి 51,000 /- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ,నగేష్,మురళి,సంజీవ్,బెంజావేను,నావజ్,రామన్న,మహబూబ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## “ప్రజా జ్యోతి”క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన బాసు హనుమంతు నాయుడు

### బాసు హనుమంతు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ గోపాల్





**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 10:**

జోగులాంబ గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాస్ హనుమంతు నాయుడు జన్మదిన సందర్భంగా ముందుగా హనుమంతు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ గోపాల్, అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ ప్రజా జ్యోతి క్యాలెండర్ ను బాసు హనుమంతు నాయుడు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రజా జ్యోతి దినపత్రిక అనేది ప్రజల్లోకి వెళ్లి గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి అందే విధంగా ప్రజా జ్యోతి అనే పత్రికను జ్యోతి వలె వెలిగేటట్టు,ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అత్యధికంగా మీ పత్రిక ద్వారా అనేక ప్రజల యొక్క సమస్యలను తీర్చడానికి ముందుకు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బాసు హనుమంతు నాయుడు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసు హనుమంతు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పూడూరు గ్రామ యువకులు



**గద్వాల ప్రజా జ్యోతి జనవరి 10:**

బిఆర్ఎస్ పార్టీ పూడూరు గ్రామ యువకులు గద్వాల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంజి,నరేంద్ర,ఈరన్న, నారాయణ,మోహన్, బిచూపల్లి,పరుష,వెను,తిరుపతి,అఫ్సర్,వీరన్న,వెంకట్రములు, పాల్గొన్నారు.

## కొన సాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

**మునిపల్లి ,జనవరి 10 (మునిపల్లి):**

కంకోల్ నుండి కప్పా డు,చౌరస్తా వరకు వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్డు మీదుగా ధ్వంసమైన చోట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. తాటి పల్ల డబ్బవాగునుండి మన్ సాన్ పల్లి ,శివారు వరకు  తారు రోడ్డు పూర్తి అయింది.ప్రస్తుతము మన్ సాన్ పల్లి రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర నుండి పెద్ద చెల్మడ గ్రామము వరకు కంకర మేట లు రోడ్డు పూర్తి కాగా తారు రోడ్డు వేయటానికి కాంట్రాక్టర్లు,అధికారులు,ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకునేలా సిద్ధమౌతున్నారు. గత చాలా సంవత్సరాలనుండి ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమావ్వతముతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రోడ్డు రిపేరు అవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జైపాల్ రెడ్డి స్మృతి అవార్డులు 16న ప్రదానం

– వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించినవారికి గుర్తింపు
– జేపీఎంసీ చైర్మన్ కే.ఎస్. రవికుమార్







**మహబూబ్‌నగర్, జనవరి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందించిన వ్యక్తులను గుర్తిస్తూ మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి స్మారక స్మృతి అవార్డులను ఈ నెల 16వ తేదీన ప్రదానం చేయనున్నట్లు జేపీఎంసీ చైర్మన్ కే.ఎస్. రవికుమార్ ప్రకటించారు. శనివారం జేపీఎంసీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లాలో సమాజానికి సేవలందించినప్పటికీ తగిన గుర్తింపు పొందని వారిని జేపీఎంసీ ఆధ్వర్యంలో ఎంపిక చేసి జైపాల్ రెడ్డి స్మారక అవార్డులతో సత్కరించనున్నట్లు తెలిపారు. జైపాల్ రెడ్డి స్మారకార్థం హైదరాబాద్‌లోని పీవీ నరసింహారావు హైవే ప్రాంగణంలో ప్రకటించిన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భావితరాలకు సాంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో జేపీఎంసీ కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గుల పోటీలు, వ్యవసాయ విధానాలపై ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, జేపీఎంసీ యాజమాన్యం చేపట్టిన జైపాల్ రెడ్డి స్మారక స్మృతి అవార్డుల కార్యక్రమం ఈ ఏడాదితో మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచిన వారిని సన్మానించి, వారికి తోచిన విధంగా పారితోషకం అందించడం అభినందనీయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక రాష్ట్ర మాజీ చైర్మన్ బి. శివకుమార్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనర్ సారూ ప్లాట్ పర్మిషన్‌పై పునఃపరిశీలన చేయండి!

**జడ్చర్ల, జనవరి 10, ప్రజా జ్యోతి**
జడ్చర్ల, కావేరమ్మపేటలో చోటుచేసుకున్న ఓ వ్యవహారం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. కొనుగోలు చేసిన ఫ్లాట్ రిజిస్ట్రేషన్ ఒక సర్వే నెంబర్‌లో ఉండగా, ఇంటి నిర్మాణ అనుమతులు మాత్రం మరో సర్వే నెంబర్‌లో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలను స్థానికులు గట్టిగా లేవనెత్తుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కావేరమ్మపేటలోని సర్వే నెంబర్ 281లో ప్లాట్ కొనుగోలు చేసిన ఓ పోలీసు ఉద్యోగి, అదే సర్వే నెంబర్‌లో ఇల్లు నిర్మించకుండా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 282లోకి వచ్చి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించడం అనుమానాలకు తావిస్తోంది. శనివారం పునాది పనులు మొదలుపెట్టగానే విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, అక్కడికి చేరుకున్న పోలీసులు వెంటనే పనులను నిలిపివేశారు. ఇదే సమయంలో, గతంలో జడ్చర్ల మున్సిపల్ టిపిఓగా పనిచేసిన మేఘన స్థలపరిస్థితి, సర్వే నెంబర్ పొజిషన్‌ను సరిగా పరిశీలించకుండా ఇంటి నిర్మాణ అనుమతులు ఎలా జారీ చేశారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ వ్యవహారంలో మున్సిపల్ యంత్రాంగం పని తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత మున్సిపల్ కమిషనర్‌తో పాటు, ప్రస్తుత టిపిఓ లక్ష్మీపతి ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా



తీసుకొని, ప్లాట్ దస్తావేజులు, ఇంటి నిర్మాణానికి జారీ చేసిన అనుమతి పత్రాలను పూర్తిగా పునఃపరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ అయి ఉంటే, వెంటనే వాటిని రద్దు చేసి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.ఈ సంఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో అనుమతుల వ్యవస్థపై పలు సందేహాలను రేకెత్తిస్తూ, అధికారుల పారదర్శకతపై ప్రశ్నార్థకంగా మారుతోంది.

# రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న మహిళలకు ముగ్గుల పోటీలు

**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**
సంక్రాంతి పండుగ సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని రాజాగారి బంగ్లా ముందు ఈ నెల 13 వ తేదీన కొల్లాపూర్ పట్టణంలో మహిళలకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు. విద్యార్థి,యువత కు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చేస్తున్న ఈ తరుణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న రత్నగిరి ఫౌండేషన్. ముగ్గుల పోటీలకు మహిళలు ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోగలరు.పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 30,116/- రెండవ బహుమతిగా 20,116/-మూడవ బహుమతిగా 15,116/- నాలుగవ బహుమతిగా 10,116/-ఐదవ బహుమతిగా 5,116 ఇవ్వడం ముగ్గుల పోటీలో పాల్గొనే వారు కొల్లాపూర్ ప్రాంతం వారై ఉండాలి తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకురావాలి.ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు ముగ్గుల పోటీలలో పాల్గొనాల అనుకున్న మహిళను ఆసక్తిగల వారు రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకోవాలి, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు:6300141297,8309672607




# సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల






**మునిపల్లి, జనవరి 10(ప్రజాజ్యోతి):**
సింగూరు, పుల్కలు,మండలాల పరిదిలో గల సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. మల్లన్న సాగర్,మహానగరానికి నీటిని వదులుతున్నారు.సింగూరు ప్రాజెక్టు రివిట్మెంట్ కట్ట మరమ్మతుల కారణంగా రోజుకు 2500క్యూసెక్కుల నీటిని 40 రోజులపాటు 8 టీ ఏం సీ లు దిగువకు వదులనున్నారు.రెండు టైర్బన్లద్వారా రోజుకు 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న జెన్ కో ,అధికారులు ఈ యేట రికార్డు స్థాయిలో విద్యుత్ ను చేయనున్నట్లు అధికారులు అంచనా చేస్తున్నారు.

# చౌట చెరువులో చేప పిల్లలను వదిలిన సర్పంచ్ మరుపాకుల చిట్టెమ్మ

**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి గ్రామంలో చౌట చెరువులో శనివారం రోజు చిన్న సీడు చేప పిల్లలను వదిలిన సర్పంచ్ మరుపాకుల చిట్టెమ్మ ముదిరాజ్ జీవన ఉపాధి కొరకు చిన్న సీడు చేప పిల్లలు ఎదుగుదల కావడానికి చౌట చెరువు కాలువలలో చేప పిల్లలను మృత్య శాఖ వారు పంపించిన చేప పిల్లలను చౌట చెరువులో పెంట్లవెల్లి ముదిరాజ్ సంఘం సభ్యులతో కలసి చేప పిల్లలను వదిలిన సర్పంచ్. వాటిని పెంట్లవెల్లి గ్రామంలోని చౌట చెరువులో వదిలారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుసురేందర్ గౌడ్ ఉప సర్పంచ్ మూలే భరత్ సంధ్యారాణి మాజీ సర్పంచ్ రాజేష్ తెలుగు సంఘం తెలుగు కుమార్ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఫీయొద్దీన్ మాజీ మండల కో ఆప్షన్ అబ్దుల్ హుస్సేన్ మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ రవి గౌడ్ నవీన్ మరియు తెలుగు సంఘం నాయకులు ఉన్నారు.



# “నూతన మసీద్ భూమి పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్,

**చిన్నంబావి, జనవరి 10 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న మసీద్‌కు భూమి పూజ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముస్లిం మత పెద్దల పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన మసీద్ నిర్మాణానికి శుభారంభం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే మసీద్ అవసరాల కోసం నూతనంగా బోరు వేసే కార్యక్రమంలో కూడా రంజిత్ కుమార్ పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమం సాగిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిచ్చన్న, కే. మునిస్వామి, కృష్ణ, కె. వేణు, మధుసూదన్, మల్లేష్, వంశి, రామకృష్ణతో పాటు గ్రామ ప్రజలు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

